ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
08-01-2025
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 118 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




2 లో

## మోగిన ఢిల్లీ ఎన్నికల భేరీ

- మోగిన ఢిల్లీ ఎన్నికల భేరీ
- వేడెక్కిన హస్తిన రాజకీయాలు
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఇదే.. ఒకే దశలో పోలింగ్
- ఈసీపై ఆరోపణలు అవాస్తవం, బాధాకరం
- ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్
- వరుసగా రెండు సార్లు ఆప్.. కాంగ్రెస్ తో పొత్తు లేదు..

**దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల నగారా మోగింది. జాతీయ రాజకీయాలకు కేంద్రమైన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ప్రకటన విడుదల కావడంతో రాజకీయాలు వేడెక్కాయి. ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది.**

**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 7:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం మధ్యాహ్నం ప్రకటించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించింది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీ గడువు ఈ నెల 23తో ముగియనుంది. 2015, 2020 ఎన్నికల్లో ఆప్ 67, 62 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ సింగిల్ డిజిట్ మాత్రమే సాధించింది. పదిహేనేళ్ల పాటు ఢిల్లీని పాలించిన కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది.

## కేసులకు భయపడేది లేదు తగ్గేదే లేదు



- నా నోరు మూయించలేరు..
- కడిగిన ముత్యంలా వస్తా..

**జయభేరి, హైదరాబాద్:**

బంజారాహిల్స్ లోని కేటీఆర్ నివాసం వద్ద మాజీ మంత్రి పార్టీ సీనియర్ నేత హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి బోడి గుండు కి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పైన వెనకకిపోము. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలని రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టిన రేవంత్ రెడ్డిని వదిలిపెట్టము. ఈరోజు హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు... విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ గారు విచారణకు సిద్ధమని చెప్పాము. ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. కేటీఆర్ అడుగడుగునా

...మిగతాది 2 లో




## దేశంలో పెరిఉగుతున్న హెచ్ఎంపివి కేసులు

**జయభేరి, న్యూ డిల్లీ, జనవరి 7 :**

జనవరి దేశంలో హెచ్ఎంపివి కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. నిన్న ఒక్క రోజే నాలుగు కేసులు గుర్తించగా.. మంగళవారం ఉదయం మరో మూడు కేసులు బయటపడ్డాయి. తాజాగా, నాగ్ పూర్ రెండు కేసులు, తమిళనాడులోని చెన్నై, సేలంలో ఒక్కో కేసు నమోదు అయ్యింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 8 కేసులను గుర్తించారు. దేశంలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రద్దీ ప్రాంతాల్లో మాస్కులు పెట్టుకోవాలని సూచిస్తున్నారు. మరోవైపు, విస్తృతంగా టెస్టులు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం.. అన్ని రాష్ట్రాలను అలర్ట్ చేసింది. కాగా, కొత్త వైరస్ రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



## ఆరోగ్య శ్రీకి సీఎం చంద్రబాబు మంగళం పాడడం తగదు

**జయభేరి, విజయవాడ, జనవరి 7:**

పేదవాడి ఆరోగ్యానికి ధీమాగా ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని సీఎం చంద్రబాబు నిర్వీర్యం చేస్తుండడంతో వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం ఎత్తివేసే కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేయడం తగదని పేర్కొన్నారు. పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఆరోగ్య శ్రీ అని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి మానస పుత్రిక ఆరోగ్య శ్రీ పథకం అని గుర్తుచేశారు. ఆరోగ్య శ్రీ పథకంపై సీఎం చంద్రబాబు మార్పులు చేస్తున్నారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 'ఎక్స్' స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు బీజేపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ సేవలను కొనియాడారు. 'ప్రాణాలు తీసే జబ్బొచ్చినా సంజీవని లాంటి ఆరోగ్య శ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం అనారోగ్యశ్రీగా మార్చింది' అని మండిపడ్డారు.



## ప్రకృతి సాగులో దేశానికే నమూనాగా కుప్పం

- రాబోయే ఐదేళ్లలో 100 శాతం ప్రకృతి సేద్యానికి కృషి
- త్వరలోనే 100 రూకార్ట్ సబ్జీ కూలర్లు...
- పనితీరు పరిశీలించి మరిన్ని తీసుకొస్తాం
- ఆహారమే మందులు... వ్యవసాయమే ఫార్మసీ అయ్యే రోజులు వస్తాయి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- కుప్పం ప్రకృతి వ్యవసాయం విజన్2029ను విడుదల

**జయభేరి, కుప్పం, జనవరి 7 :**

ప్రకృతి వ్యవసాయంలో కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే నమూగా మార్చుతానని, రాబోయే ఐదేళ్లలో వందశాతం ప్రకృతి వ్యవసాయంగా మార్చేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏ వ్యక్తికి ఏ మందులు అవసరమో ప్రస్తుతం తయారవుతున్నాయని, భవిష్యత్తులో ఏ వ్యక్తికి ఏ ఆహారం అవసరమో అదే పండించే విధానం కుప్పం నుండే ప్రారంభం కావాలని అన్నారు. మన పొలాలే ప్రజలకు శ్రీరామ రక్షగా పంటలు పండించే విధానానికి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జనభా అంతా ఆర్గానిక్ ఆహారమే తినే పరిస్థితి వస్తుందని తెలిపారు. కుప్పం ప్రకృతి వ్యవసాయం విజన్ 2029ను సోమవారం విడుదల చేశారు. అనంతరం శీగలపల్లిలో ప్రకృతి వ్యవసాయ రైతులతో ముఖాముఖి అయ్యారు. రైతులు చేస్తున్న సాగు పద్ధతులను అడిగి తెలుసుకుని వారి అనుభవాలు ఆసక్తిగా విన్నారు అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.

## శ్రీ తేజను పరామర్శించిన అల్లు అర్జున్



**జయభేరి, హైదరాబాద్, జనవరి 7:**

హీరో అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను మంగళవారం ఉదయం పరామర్శించారు. అల్లు అర్జున్‌తో నిర్మాత దిల్ రాజు ఆస్పత్రికి వచ్చారు. అల్లు అర్జున్ ఆస్పత్రికి వచ్చిన సందర్భంగా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. 2024 డిసెంబర్ 4న పుష్ప2 బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్ ఏరియాకు చెందిన రేవతి చనిపోయింది. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. అప్పటి నుంచి బాలుడు చికిత్స పొందుతున్నా.. అల్లు అర్జున్ పరామర్శలకు రాలేదనే విమర్శలు వచ్చాయిఅయితే.. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని తన లీగల్ టీమ్ చెప్పడంతో.. శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో అల్లు అర్జున్ వివరించారు. ఈ నేపథ్యంలో.. మంగళవారం పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు.అటు ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్, పుష్ప 2 నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, డైరెక్టర్ సుకుమార్ ఆర్థిక సాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి సాయం చేయగా.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50 లక్షల సాయం చేశారు. ఈ చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి ఇచ్చారుఅల్లు అర్జున్‌కు ఇటీవలే నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. దీంతో అల్లు అర్జున్ కోర్టుకు వచ్చి.. సంతకం చేసిన బెయిల్ పూచీకత్తు పత్రాలు అందించారు. అల్లు అర్జున్‌కు పలు షరతులు విధించింది. కేసు గురించి ఎవరితో మాట్లాడవద్దని.. సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది.అంతేకాకుండా.. ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు రెండు నెలల పాటు వ్యక్తిగతంగా హాజరుకావాలని కోర్టు స్పష్టం చేసింది. అటు అల్లు అర్జున్‌కు బెయిల్ ఇవ్వొద్దని పోలీసులు కోర్టును కోరారు. అల్లు అర్జున్ డబ్బు, పలుకుబడి ఉన్న వ్యక్తి అని.. సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ వాదించారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. అల్లు అర్జున్‌కు షరుతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.



## టిబెట్‌నేపాల్ సరిహద్దులో భారీ భూకంపం

- 53 మంది మృతి .. 38 మంది గాయపడినట్లు

**జయభేరి, న్యూ డిల్లీ, జనవరి 7:**

టిబెట్‌నేపాల్ సరిహద్దులో భారీ భూకంపం సంభవించింది. భూ ప్రకంపనలతో దాదాపు 53 మంది చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో 38 మంది గాయపడినట్లు తెలిపారు.మంగళవారం ఉదయం చైనాలోని టిబెట్ ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రతతో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో చాలా మంది శిథిలాల క్రింద చిక్కుకుపోయారు. ఈ ఘటనలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు. సమాచారం

...మిగతాది 2 లో

## ద్రవ్యోల్బణం బలహీన రూపాయే అంశాలు

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మోగిన ఢిల్లీ ఎన్నికల భేరీ

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ఇవే**

2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వివరాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మీడియాకు వివరించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5వ తేదీన ఒకే దశలో జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన కౌంటింగ్ జరుగుతుంది. అదే రోజు ఫలితాలు వెలువడుతాయి. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలున్నాయి. వాటిలో 12 ఎస్సీ రిజర్వ్డ్ స్థానాలు. ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల మంది ఓటర్లున్నారు. ఢిల్లీలో అన్ని పోలింగ్ బూత్ ల్లో తాగు నీరు, టాయిలెట్స్ వంటి అన్ని సదుపాయాలు కల్పిస్తామని రాజీవ్ కుమార్ తెలిపారు. సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు అవసరమైన ఫెసిలిటీస్ కల్పిస్తామన్నారు.

**ఈసీపై ఆరోపణలు అవాస్తవం, బాధాకరం**

ఓటర్ల జాబితా రూపకల్పనలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలను ఎన్నికల సంఘం తిప్పి కొట్టింది. ఓటర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేదని స్పష్టం చేసింది. తప్పుడు ఆరోపణలు తమను బాధించాయని సీఈసీ రాజీవ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈవీఎంలపై వస్తున్న ఆరోపణలు కూడా నిరాధారమన్నారు. వాటి ట్యాంపరింగ్ అసాధ్యం అని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గత ఎన్నికల సమయంలో వీవీ ప్యాట్ లను గణించామని, ఒక్క ఓటు కూడా తేడా రాలేదని రాజీవ్ కుమార్ గుర్తు చేశారు.

**వరుసగా రెండు సార్లు ఆప్**

2020లో జనవరి 6న ఎన్నికలు, ఫిబ్రవరి 8న పోలింగ్, ఫిబ్రవరి 11న ఓట్ల లెక్కింపు జరిగింది. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ వరుసగా మూడవసారి అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకుంది, అయితే బిజెపి ఢిల్లీని స్వాధీనం చేసుకోవాలని చూస్తోంది. అనూహ్య విజయంపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ గట్టి సవాల్ కు సిద్ధమవుతోంది.

**కాంగ్రెస్ తో పొత్తు లేదు..**

2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ కూటమిలో భాగంగా కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేసినప్పటికీ, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయనున్నాయి. 70 మంది సభ్యుల అసెంబ్లీ కాలపరిమితి ఫిబ్రవరి 23తో ముగియనుండటంతో కొత్త సభను ఏర్పాటు చేయడానికి అంతకంటే ముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

**ఆప్ అభ్యర్థుల లిస్ట్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) ఆదివారం 38 మంది అభ్యర్థులతో నాల్గవ, తుది జాబితాను విడుదల చేసింది, మొత్తం 70 మంది పోటీదారులను ప్రకటించిన మొదటి ప్రధాన పార్టీగా నిలిచింది. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నాలుగోసారి న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి, ముఖ్యమంత్రి అతిషి కల్కాజీ నుంచి పోటీ చేయనున్నారు.

## తగ్గేదే లేదు

రేవంత్ రెడ్డి తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే ఈ కేసు. అటెన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటుంది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పైన అక్రమ కేసు పెట్టి అటెన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులను ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ కోసం కేసులు రేవంత్ రెడ్డి పెడతాడని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ అభివృద్ధిని మా పార్టీకి ముఖ్యం . రేవంత్ రెడ్డి ని కూడా ఫార్ములా ఈ కంపెనీ కలిసిన ఇప్పటిదాకా బయట పెట్టలేదని అన్నారు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు...వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి ఈ కేసు. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన ఎన్ని రకాల కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడిన తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న మేము ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్ గారి పెట్టిన కేసులు కానీ పార్టీ నేతల పైన పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. ఆయన ముఖ్యమంత్రిగా మాకు అధికారుల పైన కోర్టుల పైన విసం ఉన్నది కానీ రేవంత్ రెడ్డి పైన లేదు. కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కానీ హైకోర్టు చెప్పింది కేవలం విచారణ మాత్రమే చేయమని, విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు తూఫెల్ కేసు. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్ళం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టై కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్ కోకి రూపాయి లబ్ధి చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్కో కంపెనీ ఫార్ములా అయ్యే నిర్వహణలో భారీగా నష్టపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్థరహితమని అన్నారు.

**నా నోరు మూయించలేరు.. కడిగిన ముత్యంలా వస్తా..**

'నా మాటలు రాసి పెట్టుకోండి. ఈ ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం. ఈ అబద్ధాలు నన్ను దెబ్బ తీయలేవు' అని కేటీఆర్ ప్రకటించారు. 'ఆ ఆరోపణలు నన్ను తగ్గించలేవు. కుట్రలతో నా నోరు మూయించలేరు' అని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి దారి తీస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. 'న్యాయవ్యవస్థను గౌరవిస్తా. న్యాయం గెలుస్తుందనేది నా ప్రగాఢ విశ్వాసం. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది. నా పోరాటానికి ఈ ప్రపంచమే సాక్షిగా నిలుస్తుంది' అంటూ కేటీఆర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## టిబెట్‌నేపాల్ లో భారీ భూకంపం

అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే సంఘటనాస్థలాలకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టి.. శిథిలాల క్రింద చిక్కుకుపోయిన వారిని రక్షించి.. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 6.35 గంటల సమయంలో టిబెట్ రాజధాని లాసా నుండి 380 కిలోమీటర్లు దూరంలో 10 కిలోమీటర్ల (6 మైళ్లు) లోతులో భూకంపం కేంద్రం ఏర్పడిందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. చైనాలో దీని తీవ్రత 6.8గా నమోదైందని పేర్కొంది. ఇక, బీహార్ రాజధాని పాట్నా సహా బీహార్‌లోని పలు జిల్లాల్లో మంగళవారం ఉదయం భూకంపం ప్రభావం పడింది. ఉదయం 6.38 గంటలకు భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పాట్నాతో పాటు సహర్సా, సీతామర్హి, మధుబని, అరాతో సహా పలు జిల్లాల్లో భూప్రకంపనలు సంభవించాయి.

## తెలంగాణ ఓటర్ల జాబితాను ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఓటర్ల జాబితా ను తాజాగా ప్రకటించారు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,35,27,925 గా ఉండగా అందులో పురుష ఓటర్ల సంఖ్య 1,66,41,489 గా ఉంది. అలాగే రాష్ట్రంలో మహిళా ఓటర్లు 1,68,67,735 మంది ఉంటే.. థర్డ్ జండర్ ఓటర్లు మాత్రం 2,829 మంది ఉన్నారు. అదే విధంగా రాష్ట్రంలో యువ ఓటర్లు అంటే 18 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 5,45,026 మంది ఉన్నారు. అలాగే సీనియర్ ఓటర్లు అనగా.. 85 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఓటర్ల సంఖ్య 2,22,091 గా ఉంది. ఇక మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ఓవర్సీస్ అంటే NRI ఓటర్ల సంఖ్య 3,591 గా ఉంది. అదే విధంగా PWD ఓటర్లు 5,26,993 మంది ఉన్నారు. అయితే రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గం శేరిలింగంపల్లి. అక్కడ 7,65,982 మంది ఓటర్లు ఉండగా.. అత్యల్ప ఓటర్లు ఉన్న నియోజకవర్గంగా భద్రాచలం 1,54,134 మంది ఓటర్లతో ఉంది.

# ద్రవ్యోల్బణం బలహీన రూపాయే అంశాలు

**కరోనా తర్వాత ప్రపంమంతా ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది. ఎందుకంటో, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి.**



నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారుపేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపధ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. GDP వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా GDP వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022,23, 2023,24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపధ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు.

స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం.

ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం GDPలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్‌కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది. మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు.


అయితే, సామాజికఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 20182020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి. 17వ లోక్‌సభలో, పార్లమెంటులో ప్రవేశపెట్టిన 10 బిల్లుల్లో 9 బిల్లులపై ఎవర్నీ సంప్రదించలేదు.. ఒక వేళ ఏదైనా చర్చ సాగినా అది అసంపూర్తిగానే మిగిలింది. ఇలా, ఏకపక్షంగా బిల్లులు ఆమోదించిన ఘనత మోడీకి దక్కిందని విపక్షాలతో పాటు ప్రజా సంఘాలు కూడా దుమ్మెత్తి పోశాయి. అయినా, పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఈ ఏడాది జరిగే లోక్ సభ సమావేశాల్లో అయినా సక్రమంగా జరుగుతుందోమో చూడాలి. ఇక, సురక్షితమైన ప్రజా మౌలిక సదుపాయాలపై కూడా విమర్శలు లేకపోలేదు. 20172022 మధ్య 244 రైలు ప్రమాదాలు జరిగాయి. మోర్బిలో వేలాడే వంతెన కూలిపోవడంతో 135 మంది మరణించారు. ఉత్తరకాశీ టన్నెల్‌లోకి ప్రవేశించిన తర్వాత 41 మంది కార్మికులు 17 రోజుల పాటు చిక్కుకుపోయారు. దీనికి తోడు.. దేశంలో సురక్షితమైన ఇంటర్నెట్ లోపం కారణంగా.. 2024 మొదటి తొమ్మిది నెలల్లో "డిజిటల్ అరెస్టులకు" సంబంధించిన మోసాలు రూ.1616 కోట్ల విలువైన నష్టాలను చూశాయి. ఏడాది క్రితం చట్టం ఆమోదించబడినప్పటికీ డిజిటల్ డేటా రక్షణ నియమాలు నోటిపై చేయలేదు. ఇవన్నీ మోదీ ప్రభుత్వంపై కేవలం విమర్శలు మాత్రమే కాదు. ఇది మోదీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా. మూడో టర్మ్‌లో ఆరు మాసాలు దాటిపోయిన కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం, వీటన్నింటిపై ఇప్పుడు ధ్యాస పెట్టాల్సి ఉంది. మరి, ఈ కొత్త సంవత్సరంలో మోదీ ఈ సమస్యలను పరిష్కరిస్తారో లేదో చూడాలి.

## గంజాయిపై ఉక్కుపాదం

**జయభేరి, విశాఖపట్నం, జనవరి 7:**

ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయి తోట కనిపిస్తే కొట్టేయండి లేదా కాల్చేయండి అని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాసాగు చేస్తున్న 8 ఎకరాల గంజాయి తోటల్ని అధికారులు ధ్వంసం చేశారు. అల్లూరి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చుతామని పోలీసులు చెబుతున్నారు. ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు కనిపించినా, గంజాయి అక్రమ రవాణా గురించి తెలిసినా, డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించినా వెంటనే 1972 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. నేరాల నియంత్రణకు డ్రోన్లు, టెక్నాలజీ వినియోగించాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ క్రమంలో పెదబయలు మండలంలోని కంతుర్లకు చేరుకున్న అధికారులు డ్రోన్ల సాయంతో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించారు. గంజాయి సాగు నివారించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ ఐజీ రవికృష్ణ, ఎస్పీ అమిత్ బర్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖ అధికారులు పాతపాడు గ్రామంలో 8 ఎకరాల్లో సాగవుతున్న గంజాయి (కానబిస్) తోటను ధ్వంసం చేశారు. జిల్లాలో కొన్ని రోజుల కిందట సైతం డ్రోన్ల ద్వారా పలుచోట్ల గంజాయి సాగు గుర్తించిన అధికారులు తోటల్ని ధ్వంసం చేశారు.ఇది అక్రమ సాగు నియంత్రణ కోసం చేపట్టిన ఆపరేషన్. ఈ ఆపరేషన్లో డ్రోన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సేవలు, A1 టూల్స్ ను ఉపయోగించి ఈ గంజా సాగులను గుర్తించి, వాటిని నాశనం చేయడంలో సహకరించాయని రవికృష్ణ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకూ మొత్తం 2,000 ఎకరాలను డ్రోన్ సర్వే బృందం పర్యవేక్షించింది. డ్రోన్ల ద్వారా గంజాయి సాగును గుర్తించి, గంజాయి తోటల్ని నాశనం చేయడం తమ లక్ష్యమన్నారు. అనంతరం వ్యక్తిగతంగా పాతపాడు గ్రామ ప్రజలతో సమావేశమై గంజాయి సాగువల్ల కలిగే దుష్ప్రరిణామాలు వివరించారు. వీటి కేసులలో ఇరుక్కుని జైలుకు వెళితే జీవితం నాశనం అవుతుందని వారికి నష్టాలపై అవగాహన కల్పించారు.గిరిజనులు చేసే గంజా సాగు వల్ల గ్రామంతో పాటు సమాజం భవిష్యత్తుకు ఏర్పడే హానిని ప్రస్తావించారు. గిరిజనులు, గ్రామస్తులు ఇక నుంచి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా ప్రతిజ్ఞ చేయించారు. వారికి ప్రత్యామ్నాయ పంటలను అందించడానికి పోలీసులు, రెవెన్యూ, అటవీశాఖలు సాయం చేస్తాయని హామీ ఇచ్చారు. ఈ ఏడాది పాతపాడులో కింగ్ బీన్స్, రాజ్మ, మిల్లెట్ వంటి ప్రత్యామ్నాయ పంటలను అందజేసినట్లు తెలిపారు.అల్లూరి సీతారామరాజు పోలీస్ విభాగం, స్థానిక గ్రామాలతో కలిసి మరింత శాశ్వతమైన, చట్టబద్ధమైన వ్యవసాయ పద్ధతుల వైపు మారేందుకు సహాయం చేస్తామన్నారు. మెరుగైన భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని వారికి సూచించారు.





## ఆంధ్రప్రదేశ్ లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన

**జయభేరి, అమరావతి:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు విశాఖ పట్నం సిద్ధం అవుతోంది ఇప్పటికే ప్రధాని మోడీ సభా ప్రాంగణాన్ని ఎస్ పి జి, ఆధీనంలోకి తీసుకుంది ఏయు ఇంజనీరింగ్ గ్రౌండ్ కు 2 కిలోమీటర్ల పరిధిలో స్థానిక ప్రజలకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేశారు. బయట నుండి వచ్చే వ్యక్తు లపై నిఘా ఉంచనున్నారు పోలీసులు. ఇక, నేడు, సభా పరిసర ప్రాంతాల్లో నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై విధించారు. ఈ నేపథ్యంలో సభా ప్రాంగ ణంలో 5000 మంది పోలీసులు చేరుకుంటున్నారు. 35 మంది ఐపీఎస్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. ఇక, ప్రధాని మోడీ కంటే ముందుగానే విశాఖ చేరుకోనున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోడీకి స్వాగతం పలికి ఆ తర్వాత రోడ్‌షోలో పాల్గొనున్నారు.


# పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

✍ **జయభేరి, ఉప్పల్ :**

మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.



రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.
ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

✍ **జయభేరి, కాప్రా :**

కాప్రా మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు (75 లక్షల రూపాయలు) కాప్రా MRO కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసిల్దార్ సుచరిత, కార్పొరేటర్లు స్వర్ణ రాజు శివమణి, శ్రీదేవి యాదవ్ BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి కృషి చేస్తా

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



✍ **జయభేరి, కాప్రా :**

పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళ వారం డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాంపౌండ్ వాల్ కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, DE బాల కృష్ణ, AE కీర్తి, పద్మశాలి టౌన్ షిప్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, భరత్, చంద్ర శేఖర్ రెడ్డి, మురాలి, గణేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



✍ **జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి అన్నారు. మంగళవారం ఓల్డ్ మల్లాపూర్ ఇదమ్మ టెంపుల్ వద్ద 60 లక్షల రూపాయలతో సీ సీ రోడ్ నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధి లో పలు పంచుకోవాలి


■ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



✍ **జయభేరి, ఘట్కేసర్ :**

పోచారం మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన రెవెన్యు విభాగం రివ్యూ మిటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం పోచారం మున్సిపల్ కార్యలయం లో రెవెన్యూ విభాగం అధికారులతో రివ్యూ మిటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలిన గ్రామలతోపాటు అన్ని వర్డు లాలో ఇంటి నెంబర్ లెని ఇండ్లు, వ్యాపార సముదాయాలు ఉండోద్దని, అధికారులకు సూచించారు మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ ఇంటి పన్నులు కట్టి మున్సిపల్ అభివృద్ధి లో పలు పంచుకోవాలని మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. అలాగే యంనంపేట్ శ్రీనిధి కాలేజ్, రాక్ ఉడ్ పాఠశాలల రీ అసెస్మెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, కమిషనర్ వీరారెడ్డి, రెవెన్యూ అధికారులు కిరణ్, సాయి రాజ్, వర్డు అఫీసర్లు బిల్ కలెక్టర్లు మొదలగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న షేక్ ఇస్మాయిల్

✍ **జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గం BRS పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్, ఎర్రబెల్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. రాబోయే స్టానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకై కస్టపడి పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, పార్టీ కోసం కష్టపడే వారికి సరైన సమయంలో సరైన గుర్తింపు వస్తుందని తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం

✍ **జయభేరి, దేవరకొండ :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి తదుపరి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



కార్యవర్గ సభ్యుడు అంకురి శ్రీకాంత్ మాట్లాడుతూ.. రెసిడెన్షియల్ విద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా వారితో సమానంగా మెనూ అందించాలి. RTE Act ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన ఏ పాఠశాల కూడా విద్యార్థులకు పరీక్ష పెట్టి అడ్మిషన్ ఇవ్వకూడదు.. అట్లా అయితే గురుకులాలు, మోడల్ స్కూల్స్ కు ఎందుకు పెడుతున్నారు. మనం చదువు చెప్పేది.. ఏ స్థాయి విద్యార్థుల కో ఆలోచన చేయండి మేలుకోకపోతే విద్యార్థులు అందరూ ఇతర పాఠశాలల బాటే రాష్ట్రం లోని పాఠశాలలు అన్ని ప్రభుత్వ సెమి రెసిడెన్సియల్ పాఠశాలలుగా మార్చాలి. రెసిడెన్షియల్ విద్యార్థుల మాదిరి మెనూ, కాస్మెటిక్ చార్జీలు అందజేయాలి. ఒకే తరహా భోజనం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అందించాలి. అన్ని పార్టీల ఎంఎల్ఏ లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి. ఒకే తరహా భోజనం అమలు అయ్యేటట్లు చూడాలి ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా తీసుకోవాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచందు నగర జాయింట్ సెక్రటరీ సంతోష్, హేమసుందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశపు మొట్టమొదటి బోన్ గ్రాఫ్టింగ్ శస్త్రచికిత్సా విజయవంతం

■ డా. రేపాకుల కార్తీక్ ఆర్థోపెడిక్ సర్జన్ కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్, వారి బృందం ఆధ్వర్యంలో అధునాతన సింథస్ RIA2 సిస్టమ్‌ను ఉపయోగించి భారతదేశపు మొట్టమొదటి బోన్ గ్రాఫ్టింగ్ విధానాన్ని అనుసరియించి శస్త్రచికిత్సా విజయవంతం చేసారు.



✍ **జయభేరి, హైదరాబాద్, జనవరి 7:**

31 ఏళ్ల రోగికి గడిచిన ఎనిమిది నెలల క్రితం అతని కాలి ఎముక విరగడంతో సమీపంలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వయించడం జరిగింది. కొన్ని నెలలు గడిచిన అతనికి జరిగిన ఫ్రాక్చర్ సరిగ్గా నయం కాకపోవడంతో కేర్ ఆసుపత్రి మలక్పేట్ డా. రేపాకుల కార్తీక్ ఆర్థోపెడిక్ సర్జన్ని కలవడంతో డా. రేపాకుల కార్తీక్ మరియు వైద్య బృందం అతను టిబియా ఎముక యొక్క నాన్‌యూనియన్‌తో బాధపడుతున్నాడు నిర్ధారణ చేసారు. రోగికి చికిత్స విధానాన్ని తెలియపరచి ఇప్పటికే ఉన్న ఇంప్లాంట్‌ను తీసివేసి, కాలి ఎముకను స్థిరీకరించడానికి ఇంటర్‌లాకింగ్ నెయిల్‌ని ఉపయోగించి కొత్త శస్త్రచికిత్స చేసాము. ఎముక అంటుకట్టుట యొక్క సాంప్రదాయిక పద్ధతికి బదులుగా, ఇది హిప్ (ఇలియాక్ క్రెస్ట్) నుండి ఎముకను తీసుకోవడాన్ని కలిగి ఉంటుంది, రోగి యొక్క తొడ ఎముక నుండి ఎముక అంటుకట్టుటను సేకరించేందుకు మేము సింథస్ RIA2 వ్యవస్థను ఉపయోగించాము. ఈ సాంకేతికత ఎటువంటి అదనపు కోతలను కలిగి ఉండదు. సమస్యల ప్రమాదాన్ని తగ్గించింది, ఇది సురక్షితంగా, తక్కువ బాధాకరమైనదిగా చేస్తుందని డాక్టర్ కార్తీక్ తెలిపారు. "బోన్ గ్రాఫ్టింగ్ కోసం భారతదేశంలో సింథస్ RIA2 వ్యవస్థను ఉపయోగించడం ఇదే మొదటిసారి. ఇది కనిష్ట ఇన్వాసివ్ టెక్నిక్, ఇది సాంప్రదాయ ప్రక్రియల సవాళ్లను, అసౌకర్యాన్ని నివారిస్తుంది, రోగులు వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది" అని డాక్టర్ కార్తీక్ జోడించారు.
ఈ వినూత్న చికిత్స సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడానికి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించడంలో కేర్ హాస్పిటల్స్ మలక్పేట్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది. అటువంటి అధునాతన పద్ధతులను అవలంబించడం ద్వారా, రోగులు తక్కువ అసౌకర్యం మరియు త్వరగా కోలుకోవడంతో సమర్థవంతమైన, సమర్థవంతమైన చికిత్సను పొందేలా చేస్తుందని ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు.

## ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

✍ **జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వైస్ పలుగుల మాధవ రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్. ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. సమావేశంలో ఘటకేసర్ పురపాలక సంఘము నందు, విలీనము అయినటువంటి గ్రామ పంచాయతిలలో అభివృద్ధి పనులలో భాగంగా CC రోడ్లకు రూ. 410.00 లక్షలు, భూగర్భ డ్రైనేజిలు వేయుటకు రూ.120.00 లక్షలు, మంచి నీటి పైప్ లైన్ వేయుటకు రూ.25.00 లక్షలు, ఓపెన్ జిమ్ లకు రూ.22.00 లక్షలు, cc పాట్చ్ వేయుటకు రూ. 15.00 లక్షలు, స్ట్రీట్ లైట్ మరమత్తులు రూ.10.00 లక్షలు, సానిటేషన్ వాహనముల మరమత్తులు రూ.10.00 లక్షలు, ఇతర పనుల నిమిత్తము రూ 18.00 లక్షలు లక్కీ వైన్స్ నుండి సాయి నికిత వెంచర్ వరకు 50 లక్షల రూపాయలతో BT రోడ్డు కోసం మొత్తము పనులు రూ.680.00 లక్షలు ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించనైనది. అన్ని వార్డులలో అభివృది పనులు చేయాలనీ పాలక వర్గం సమక్షంలో ఆమోదం తెలుపడం జరగింది అని తెలిపారు.
అదేవిధంగా నూతన పాలక వర్గం ఏర్పడిన నాటి నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు CC రోడ్లు, BT రోడ్లు, UGD పనులు, విధి దీపాలు, పార్కుల అభివృద్ధి, స్మశానవటికలు, గ్రావియార్డులు, ఇలా అనేక అభివృద్ధి పనులు మా పాలక వర్గం సహాయంతో, మున్సిపల్ అధికారుల సహకారంతో చేసుకున్నామని అంతే కాకుండా మూడు సార్లు జాతీయ స్థాయిలో స్వచ్ సర్వేక్షన్ అవార్డు లు కార్మికులు చేసిన సేవకి ప్రతి రూపంగా అవార్డులు అందుకున్నామని తెలుపుతూ.. ఈ ఐదు సంవత్సరల కాలంలో నాతో కలిసి పని చేసిన ప్రతి ఒక్కరికి పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు, నాయకులకు, పట్టణ ప్రజలకు, పత్రిక సోదరులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, 2వ వార్డ్ కౌన్సిలర్ కే రమాదేవి, 3వ వార్డ్ కౌన్సిలర్ బొక్క సంగీత, 4వ వార్డ్ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, 5వ వార్డ్ కౌన్సిలర్ కే అనురాధ, 6వ వార్డ్ కౌన్సిలర్ కుమారి నస్రీన్ సుల్తానా, 7వ వార్డ్ కౌన్సిలర్ ఎస్ నాగ జ్యోతి, 10వ వార్డు కౌన్సిలర్ బి శశికళ, 11వ వార్డ్ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, 12వ వార్డ్ కౌన్సిలర్ ఎం పద్మారావు, 15 వ వార్డ్ కౌన్సిలర్ బి నరేష్‌యాదవ్, 17 వ వార్డ్ కౌన్సిలర్ బి నర్సింగ్ రావు, 18వ వార్డ్ కౌన్సిలర్ కే రవీందర్, కోఆప్షన్ సభ్యులు పి అరుణ, షౌకత్, బొక్క సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ P.రాకేశ్, మేనేజర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






## పెన్షనర్స్ భవన్ దేవరకొండకు జీవితకాలం కరెంటు బిల్లు చెల్లింపులు

జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సేవాసదనం నందు ఈ రోజు జరిగిన సమావేశంలో సీనియర్ సభ్యులు యం ఏ ఖాన్ రిటైర్డ్ తాను జీవితకాలం సేవాసదనంనకు కరంటు బిల్లు నెల నెల చెల్లిస్తాను అని ఈ నెల బిల్లు చెల్లించినారు, మరియు బి జగపతి రావు రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాలతమ్మ గారలు జీవిత కాలం సేవాసదనం నకు దిన పత్రిక అందజేస్తామని గత మూడు సంవత్సరాలనుండి అందజేస్తున్నారు. మా సేవాసదనంనకు మా పెన్షనర్స్ మిత్రులు అందజేస్తున్న ఆర్థిక సహకారం వేల కట్టలేనిది అని కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగనూరు లింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి, వనం బుచ్చయ్య, మునిని వీరయ్య,బలరాం, వడ్డే పల్లి గోపాల్, మౌలానా తదితరులు పాసలుగోన్నారు.

## అంతర్ జిల్లాల జూనియర్ అర్చరీ కోరకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు ఎంపికలు



జయభేరి, పరవాడ:

ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల జూనియర్ ఆర్చరీ చాంపియన్ షిప్ రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో పాల్గొనుటకు ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా ఆర్చర్లను ఎంపిక 10 వ తేదీన సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరుగును అని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. నిశాంత్ తెలిపారు.ఆసక్తి గల క్రీడాకారులు 10 తేదీ ఉదయం 9 గంటలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ ఆర్చరీ గ్రౌండ్ నందు హాజరు కావలని మరియు ప్రతి ఆర్చర్ ఫోటో, ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రం తీసుకోని రావలెనని తెలిపారు.

## భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి

- దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం సమగ్ర శిక్ష ఏపీసి జయ ప్రకాష్



జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడ భవిత కేంద్రాన్ని అకస్మికంగా అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి ఆర్.జయ ప్రకాష్ సందర్శించారు. దివ్యాంగులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా అన్ని రకాల సేవలు,సదుపాయాలు కల్పించడంతోపాటు అలవెన్సెస్, ఉపకరణాలు ఉచితంగా అందించడంతోపాటు దివ్యాంగులకు అవసరమైన స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ కల్పిస్తూ దివ్యాంగులకు శారీరక,మానసిక అభ్యున్నత వికాసానికి ప్రత్యేక శిక్షణ ద్వారా, భవిత కేంద్రాల్లో ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా తోడ్పడుతుందని అన్నారు. భవిత కేంద్రాన్ని సందర్శించి భవితలో జరుగుతున్న కార్యక్రమాల పట్ల, దివ్యాంగులకు కల్పిస్తున్న సదుపాయాలు పట్ల ఏపీసి ఆర్.జయప్రకాష్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫిజియోథెరపీ కార్యక్రమాల గురించి దివ్యాంగుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి.శకుంతల, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, ఫిజియోథెరపిస్ట్ కిరణ్, వెంకటలక్ష్మి, భవిత ఉపాధ్యాయురాలు టి. కుమారి, దివ్యాంగులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు




జయభేరి, హైదరాబా,ద్ జనవరి 7:

మాదాపూర్‌లోని గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ మంగళవారం ఉదయం సోదాలు నిర్వహిస్తోంది. గ్రీన్ కో తోపాటు అనుబంధ సంస్థ 'ఏస్ నెక్ట్‌స్‌జెన్'లోనూ సోదాలు చేస్తున్నారు. గ్రీన్‌కో అనుబంధ సంస్థల నుంచి బీఆర్ఎస్ కు ఎన్నికల బాండ్లు ఇచ్చినట్లు గుర్తించిన అధికారులు.. రూ.41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలుపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.ఇక, ఏపీ, పచిలీపట్నంలోని కార్యాలయానికి ముగ్గురు తెలంగాణ ఎసిబి అధికారులు వెళ్లినట్లు సమాచారం. కాగా, ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగినట్లు గుర్తించిన ప్రభుత్వం.. విచారణకు ఆదేశించిన నేపథ్యంలో ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫార్ములా ఈ రేసింగ్ లో గ్రీన్ కో కూడా భాగస్వామ్యం కావడంతో.. ఆ సంస్థ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు చేస్తోంది.

# ఐనవోలు జాతర ఏర్పాట్లపై సమీక్ష

- ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు
- దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే




జయభేరి, హన్మకొండ, జనవరి 07:

మంగళవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి ఐనవోలు జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి నుండి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐనవోలు జాతర నిర్వహించడం జరుగుతుంది కనుక ఐనవోలు జాతర నిర్వహణలో భాగంగా శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొనుటకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలుగకుండా భక్తుల కోసం చేసే ఏర్పాట్ల పై వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మేడారం జాతర తర్వాత అతి పెద్ద జాతర మన ఐనవోలు జాతర. మన ఐనవోలు జాతరకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. అందులో భాగంగా ట్రాఫిక్ నిర్వహణ , పారిశుధ్య నిర్వహణ ప్రతిదీ చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమములో టెస్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, వర్ధన్న పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కూడా వైస్ చైర్మన్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతి బాధాకరం

- అనంతరం మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శ



జయభేరి, వర్గల్, జనవరి 07 :

వర్గల్ మండలం తునికి కాల్సా మాజీ సర్పంచ్ గంగుమళ్ల సోమిరెడ్డి (90) మంగళవారం మృతి చెందారు.
సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా పనిచేసిన సోమిరెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేశారు. సోమిరెడ్డి మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సోమిరెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

### మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

స్వర్గీయులైన మాజీ ఎంపీటీసీ గొడుగు జనార్ధన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అన్నివేళలా అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రచార కమిటీ చైర్మన్ రంగారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి , మండల అద్యక్షుడు సందీప్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సాయికిరణ్ గౌడ్ , మాజి ఎంపిపిలు విద్య కూమార్ గౌడ్,మోహన్, మాజి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీరాం నర్సింలు,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- పార్టీలో సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్




జయభేరి, కొండమల్లేపల్లి :

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. కొండమల్లెపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లికి చెందిన భూషరాజు సురేష్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. భూషరాజు సురేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. భూషరాజు సురేష్ బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన సురేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది.మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ సునీతకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దైర్యపురి తండాలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికి రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసాని లింగా రెడ్డి,రావుల వెంకటేశ్వర్లు, వస్కుల కృష్ణయ్య,భూషరాజు సైదులు,వాడిత్య బాలు ,గుండాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకుండా దాడుల

- బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా



జయభేరి, దేవరకొండ :

మున్సిపాలిటీ అధ్యక్షుడు గుండాల అంజయ్య ఆద్వర్యంలో ఐబీ వద్ద మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అంకూరి నర్సింహా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి యువకులను, దాడులకు పాల్పడేలా రెచ్చగొడుతున్నారని, రాజకీయ ముసుగులో రేవంత్ రెడ్డి రౌడిజం చేస్తున్నారని, పరిపాలన చేతకాక , ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలం వెలదీస్తున్నారని... రాష్ట్రంలో బీజేపీ కార్యకర్తల మీద దాడులకుపాల్పడితేఏఒక్కకాంగ్రెస్‌నాయకులు రోడ్డు మీద తీరగలేరు అని మేము తల్చుకుంటే కాంగ్రెస్ ఆఫీసు నీ 10 నిమిషాల్లో తగలబెడతం అని నీ తాటాకు చప్పులకు భయపడే కార్యకర్తలం కాదు అని ఇకనైనా ఈ దాడులు ఆపి రాష్ట్రంలో ఉద్యోగులకు, రైతులకు యువకులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని యెడల రాష్ట్రంలో నిన్ను తిరగానీయకుండ అడుగడునా అడ్డుకుంటాం అని హెచ్చరించడం జరిగింది. ఈ సమావేశంలో రెడ్డి శంకర్(ఫోటో స్టూడియో) అర్ధం రమేష్ (రియల్ ఎస్టేట్), ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర భిక్షపతి,చిత్రయాలా నాగేంద్ర, చిత్రం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పై బీజేపీ స్పష్టమైన ప్రకటన చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్లో రాస్తారోకో



జయభేరి, పరవాడ:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటనలో విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రకటన చేయాలి సిపిఎం ఆధ్వర్యంలో పరవాడ సినిమా హాల్ జంక్షన్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వివి రమణ మాట్లాడుతూ మోడీ ఈనెల 8న విశాఖ పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.బిజెపి కూటమి నేతలు స్పష్టమైన ప్రకటన చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ పరిశ్రమల వలన కాలుష్యం పెరుగుతుందని ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసే చర్యలు ఉపసంహరించుకోవాలని అన్నారు. ఆర్సి మెటల్ స్టీల్ ప్లాంట్ ప్రతిపాదన ఉపసంహరించి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలని సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేవరపల్లిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వలన గిరిజన జీవితాలు అతలాకుతలం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్యుతపురంలో గ్రీన్ ఎనర్జీ ఎన్టిపిసి లో మత్స్యకారులకు స్థానిక నిర్వాసితులకు 75% ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సిపిఎం నాయకులు కొప్పాక దేవుడు, జి అప్పారావు, కే నాయుడు, బి లచ్చిబాబు, జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడి హేయమైన చర్య

- తెలంగాణలో శాంతి భద్రతలు పూర్తిగా సన్నగిల్లిపోయినాయి
- బిజెపి రాష్ట కార్యాలయం పై గూండాలు రౌడీషీటర్లు కాంగ్రెస్ కార్యకర్తల ముసుగులో దాడి చేశారు
- బిజెపి మండల అధ్యక్షుడు పంజల అశోక్ గౌడ్,ఉపాధ్యక్షుడు బారు అరవింద్

జయభేరి, గజ్వేల్, జనవరి 07 :

బిజెపి ప్రధాన కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజల అశోక్ గౌడ్,ఉపాధ్యక్షుడు బారు అరవింద్ మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోజురోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి పునుకున్నారంటే కాంగ్రెస్ ఎంతకీ బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను బిజెపి నిలదీస్తుంటే మిగుండు పడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పరిపాలన చేత కాగా అల్లరల్లు సృష్టించాలని ఉద్దేశ్యమా? ప్రశాంతంగా తెలంగాణ ను ఏం చెయ్యాలని అనుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదారాబాద్ లో శాంతి భద్రతల కాపాడాల్సిన ప్రభుత్వమే అశాంతి చెలరేగేలా దాడులు సంస్కృతికి తెర లేపిందని దుయ్యబట్టారు. బిజెపి తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతె బిజెపి శ్రేణులు చూస్తూ ఊర్కోరనినే విషయం సిఎం రేవంత్ రెడ్డి గ్రహించాలన్నారు.

## పోలీసుల దాడులలో 22 లీటర్ల గుడుంబా స్వాధీనం

- ముగ్గురి అరెస్ట్



జయభేరి, శాయంపేట :

శాయంపేట మండలం గంగిరేణిగూడెం నుండి పత్తిపాక ఆటోలో గుడుంబా తరలుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో పత్తిపాక గ్రామ శివారులో రూట్ వాచ్ చేయుచుండగా ఒక మహిళ ఆటో డ్రైవర్ గుడుంబ తరిలిస్తూ పట్టుబడినారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్.ఐ డి.సులోచన, సివిల్ ఎస్.ఐ పరమేష్, ఎ.ఎస్.ఐ కుమారస్వామి, కానిస్టేబుల్ ఖలీద్ పాల్గొన్నారు, వీరి ఇద్దరినీ శాయంపేట ఎం.ఆర్.ఓ ముందు బైండోవర్ చేయడం జరిగింది.

## గృహనిర్బంధంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి



జయభేరి, పరవాడ:

విశాఖపట్నం పర్యటనకు విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభకు ఎటువంటి అవంతరాలు జరగకుండా పోలీస్ శాఖ వారు ముందు జాగ్రత్త చర్యలు క్రింద మంగళవారం రాత్రి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ నివాసానికి చేరుకొని ఆయనను అదుపులోకి తీసుకోని పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ నిర్బంధ చర్యలను ఖండిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నిస్తారు అనే భయంతో ప్రభుత్వం ఉద్యమ నాయకులను గృహనిర్బంధం అరెస్టులతో బయపెడుతుందని దీని వలన ప్రజలు నుంచి వచ్చే ఉద్యమాలను ఎవ్వరూ ఆపలేరని గనిశెట్టి హెచ్చరించారు.

# ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు

- ఫార్ములా ఈ రేస్ కేసులో పస లేదు
- తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి అక్రమ కేసులతో డ్రామాలు
- ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడం పక్కనపెట్టి పాలనపై దృష్టి పెట్టాలి
- ప్రజా కోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు
- పార్లమెంటు చట్టం చేసిన ఎన్నికల బాండ్ల సేకరణ తప్పెలా అవుతుంది
- ఎన్నికల బాండ్లు సేకరించిన కాంగ్రెస్, బిజెపిపై కూడా కేసులు నమోదు చేయాలి
- గజ్వేల్ లో విలేకరుల సమావేశంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



జయభేరి, గజ్వేల్, జనవరి 07 :

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నించిన కేటీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన ఫార్ములా ఈ రేసు కేసు లో పసలేదని ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫార్ములా ఈ రేస్ తో హైదరాబాద్ పేరును ప్రపంచవ్యాప్తంగా వినిపించేలా చేసిన కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడం, అరెస్టులతో బెదిరించడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఏసీబీ విచారణకు తన న్యాయవాదితో వెళ్లిన బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని కాలరాయడమేనన్నారు. అక్రమ కేసులతో ప్రతిపక్షాల మనో ధైర్యాన్ని దెబ్బతీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నించడం మానుకొని, పాలనపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతోపాటు, సమస్యలను కూడా పరిష్కరించడం లేదని ఆరోపించారు. రైతులు రైతు భరోసా, ప్రజలు సంక్షేమ పథకాలను గుర్తు చేసుకోకుండా డైవర్షన్ రాజకీయాలను చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ పాలనపై దృష్టి పెట్టి 6 గ్యారంటీలో అమలను చేయాలని ప్రతాపరెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదని, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై నమోదు చేసిన అక్రమ కేసులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు కోసం యుద్ధాన్ని ప్రకటించిన కేటీఆర్ పై కక్షతోనే కేసులు బనాయిస్తున్నట్లు విమర్శించారు. ప్రజల పక్షాన గొంతెత్తుతున్న ప్రతిపక్ష పార్టీలు లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కక్ష తీర్చుకుంటున్నట్లు ఉందని అన్నారు. ఫార్ములా ఈ కారు రేసింగ్ ప్రపంచ దేశాల్లో హైదరాబాద్ కు మంచి పేరు తెచ్చిపెట్టగా, కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతూ నిధుల మళ్లింపు, ఎన్నికల బాండ్ల పేరిట కేటీఆర్ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. అయితే ఎన్నికల బాండ్ల పేరిట నిధులు సమీకరించుకోవచ్చని పార్లమెంట్ సాక్షిగా చట్టం తేగా, 2022 లో జరిగిన ఈ అంశాన్ని ప్రస్తుతం తెరపైకి తెస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా కార్ ఈ రేసింగ్ 2023 లో జరగగా, కేవలం కెసిఆర్ కుటుంబం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్, రైతు భరోసా, పంట రుణమాఫీ తదితర అంశాలపై బీఆర్ఎస్ పోరాటం చేస్తుండగా, అక్రమ కేసులతో భయపడకుండా ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల బాండ్లు సేకరించిన కాంగ్రెస్, బిజెపిలపై కూడా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల హక్కుల సాధనలో ముందుండి పోరాటం చేస్తామని, ఇందుకోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని వివరించారు.



## టీడీఆర్ లెక్క 150 కోట్లపైనే

జయభేరి, తిరుపతి, జనవరి 7:

తిరుపతి నగర పాలక సంస్థకు ఏకంగా 150కోట్లు రూపాయలు నష్టం చేకూర్చారని విజిలెన్స్ నివేదికలో తేల్చింది. మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం సేకరించిన అస్తులను కమర్షియల్ గా మార్చి వాటి విలువ పెంచి అయిన వారికి ఇష్టానుసారం టీడీఆర్ బాండ్స్ ఇచ్చారని దీంతో నగర పాలక సంస్థ నష్ట పోయిందని నివేదిక తేల్చి చెప్పింది. మాస్టర్ ప్లాన్ రహదారుల పేరుతో భూమన గ్యాంగ్ చేసిన దందా బయటపడిందని అంటున్నారు. ఈ స్కాంలో భూమనతో పాటు పలువురు వైసీపీ నేతలు, ప్రభుత్వం యంత్రాంగం మెడకు ఈ ఉచ్చు బిగుసుకోవడం ఖాయమంట. వైసీపీ పాలకులు అయిన వారికి ఇష్టానుసారం ప్రభుత్వ ధనాన్ని దోచి పెట్టారు. వివిధ పథకాల పేరుతో తమ వారికి అయాచిత లబ్ధి చేకూర్చారు. దీంతో పాటు తాము లబ్ధిపొందారు..ఈ విధంగా జరిగింది తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం.. మొత్తం మాస్టర్ ప్లాన్ రహదారుల్లో ఏకంగా 104 రహదారుల నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు చేశారు. 2003 సంవత్సరం చివర్లో హడావుడిగా నిర్మాణం పనులు నెత్తికెత్తుకున్నారు.. ఇందులో బాగంగా 23 రహదారుల నిర్మాణం పూర్తి చేసారు. అయితే వాటి కోసం 1,389 అస్తులను సేకరించారు. వారికి పరిహారం ఇవ్వడానికి నిధులు లేక పోవడంతో టీడీఅర్ బాండ్ల ఇవ్వడం మొదలు పెట్టారు. అక్కడే అసలు మతలబు జరిగింది. . ఆ రహదారులు వేస్తుంది తమ అస్తుల విలువ పెంచుకోవడానికే అని అప్పట్లో విమర్శలు వచ్చాయి.. దానికి తగ్గట్లు గానే వైసీపీ హయాంలో రహదారులు వేసిన ప్రాంతాలలో ఆ పార్టీ కీలక నేతలు అయిన సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డితో పాటు స్థానిక నేతలు, కార్పొరేటర్ల , చివరికి గల్లీ నేతల అస్తులు కూడా ఉన్నాయి. కొత్త రహదారులు వేయడం పుణ్యమాని వాటి ధరలు పెరిగి పోయాయి.ఇక అదే సమయంలో సదరు నాయకులు తమ అస్మదీయులకు న్యాయం చేయాలని భావించారు. అందులో భాగంగా రెసిడెన్షియల్ ఏరియాలను సైతం కమర్షియల్గా మార్చి వేశారు.. అందుకు గాను తమ వారితో అప్పటి కప్పుడు రహదారి వేస్తున్న ప్రాంతాలలో కమర్షియల్ షెడ్స్ వేయించడం లాంటి కార్యకలాపాలు చేయించారు. చిన్న పాటి హోటల్స్ పెట్టించారు. వాటిని చూపిస్తూ అ ఏరియా మొత్తం కమర్షియల్ లెక్కలతో రికార్డులు తయారు చేయించారు. ఆ విధంగా వారు చేయడంతో పెద్ద ఎత్తున నగర పాలక సంస్థకు ఖజానాకు నష్టం వాటిల్లింది. దానికి తోడు రిజిష్ట్రార్ కార్యాలయంలో అధికారులతో మార్కెట్ వాల్యు పెంచి అంచనాలు వేయించారు.మాస్టర్ ప్లాన్ రహదారుల కోసం మొత్తం 1,389 అస్తులను సేకరించగా అందులో టీడీఅర్ బాండ్ల జారీకి అర్హమైనవని 1,149గా తేల్చారు. ఎన్నికల లోపే హడావుడిగా 442 బాండ్లను జారీ చేశారు. ఇంకా 707 ఆస్తులకు సంబంధించి బాండ్లను జారీ చేయాల్సి ఉంది. అప్పట్లోనే వీటి పైన టీడీపీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడంతో వాటిపై అప్పటి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అయిన లక్ష్మి విచారణకు అదేశించారు. దాంతో మిగతా స్థలాలకు టీడీఆర్ బాండ్లు జారీ చేయలేక పోయారు. జారీ చేసిన టీడీఅర్ బాండ్ల విలువ 850కోట్లు కాగా అందులో అనవసరంగా 150 కోట్లు పెంచారని .. వాస్తవ విలువ 700 కోట్లుగా విజిలెన్స్ తేల్చి చెప్పింది.మొత్తం వ్యవహారంలో కీలక పాత్ర పోషించింది మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డేనంట.. భూమనతో పాటు ఆయన కూమారుడు మాజీ డిప్యూటీ మేయర్, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భూమన అభినయ్‌రెడ్డితో పాటు అప్పట్లో పనిచేసిన నగర పాలక సంస్థ కమిషనర్ హారిత, టౌన్ ప్లానింగ్ , నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారులు దందా మొత్తం నడిపించారని అంటున్నారు. భూమన కరుణాకరరెడ్డి పర్సనల్‌గా తీసుకుని నడిపించిన ఈ తతంగంలో ఎవరి వాటాలు వారికి ముట్టాయంటున్నారు.మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరుగుతుండటంతో మరింత మంది పాత్ర బయటపడే అవకాశముందంట. దీనికి సంబంధించి తమ కంటే రిజిష్టేషన్ శాఖ సిబ్బంది ప్రధానంగా ఇరుక్కు పోతారని... తమకేమి నష్టం లేదని తిరుపతి టౌన్ ప్లానింగ్ అధికారులు అంతర్గత సంభాషణల్లో అంటున్నారంట.. మొత్తం మీద మున్సిపల్ శాఖ సైతం దీనిపై అనంతపురం అర్జేడీ విశ్వనాథ్ అధ్వర్యంలో ఎంక్వయిరీ చేయించింది. ఆ నివేదిక కూడా బయట పడితే ఈ కుంభకోణంలో తిమింగలాలతో పాటు చిన్నా చితకా చేపల భాగోతం కూడా బయటపడుతుందంటున్నారు.

# ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

- బిజెపి సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి, వెంకటరమణ



జయభేరి, గజ్వేల్, జనవరి 07 :

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ సర్కార్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బిజెపి సీనియర్ నాయకుడు దారం గురువారెడ్డి, వెంకటరమణ, అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణ, దారం గురవారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలమైందని, రైతులకు రైతుబంధు 15000 ఇస్తామని, మోసం చేస్తుందని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత ధరణి లో సమూల మార్పులు చేసి అసైన్ ల్యాండ్, లావని భూమి పట్టా చేసి రైతులకు ఇస్తా అని హామీ ఇచ్చిందని ఆ హామీని తుంగలో తొక్కిందని అన్నారు. మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో ప్రభుత్వం గతంలో తీసుకున్న రైతుల భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం టీజిఐఐసి కి దారాదత్తం చేసి బడా కంపెనీలకు వంత పాడిందని, మత్తడి మైసమ్మ దేవాలయం ఉదంతం ఇటీవల మనం చూసామని మత్తడి మైసమ్మ దేవాలయానికి చెందిన భూమి అన్యాక్రాంతమైందని, ఇలా రాష్ట్ర మొత్తం చాలా చోట్ల దేవాలయాల భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, వెంటనే రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, దేవాలయాల భూములు పరిరక్షించాలని లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి,మహేందర్, బారు అరవింద్, సందీప్, రాజు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేతా

- సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ప్రతాప్ రెడ్డి



జయభేరి, గజ్వేల్, జనవరి 07 :

గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు అంజమ్మ, పద్మ, చంద్రశేఖర్, ప్రవీణ్, కృష్ణారెడ్డి, నవీన్ కుమార్, ఎల్లయ్య, ఉప్మా, సత్తయ్య, పోచయ్య, అలీముద్దీన్, స్వామి యాదమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో లక్షలాదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జఖీయోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, ఎంపీపీ పందు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలెటి ఇంద్రసేనారెడ్డి, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, రాష్ట్ర నాయకులు ఖాజా విరసత్ అలీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# దేవరకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు




జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఏఎస్పీ పి.మౌనిక, సీఐ నరసింహులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చాలా పెద్ద బాధ్యత మీపై ఉందని అన్నారు. డ్రైవర్లకు మానసిక ఒత్తిడి ఉంటుందని, అయినప్పటికీ దృఢంగా ఉంటూ డ్రైవింగ్ లో జాగ్రత్తలు పాటించి ప్రయాణికులను గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే మీ కుటుంబంతో పాటు, ఎదురుగా వచ్చే వారి కుటుంబాలు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. రోడ్డు భద్రతా సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలని అన్నారు. డ్రైవింగ్ కు సంబంధించి డిపో అధికారుల నుంచి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిబంధనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు. మిమ్మల్ని నమ్ముకుని ప్రయాణికులు, మీ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని జాగ్రత్తగా డ్రైవ్ చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఇవ్వాలన్నారు. ఆర్టీసీ అంటే ప్రజలకు, ప్రయాణికులకు పూర్తి విశ్వాసం ఉంటుందని, ఆ నమ్మకాన్ని కోల్పోవద్దని పలు సూచనలు చేశారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ.. దేవరకొండ డిపో పరిధిలో గతంతో పోలిస్తే చాలావరకు ప్రమాదాలు తగ్గాయని అన్నారు. డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ.. ప్రయాణికులను సురక్షితంగా తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ పాపారాజు, సమద్, మరియు సిబ్బంది, పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చెయ్యండి

- మండల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల

జయభేరి, పరవాడ:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటనలో జరుగు భారీ బహిరంగ సభ విజయవంతం చెయ్యాలని అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు,పెందుర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి, నియోజవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ గొర్లె రామానాయుడు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ బుధవారం విశాఖలో జరగనున్న ప్రధాన మోడీ రోడ్ షో బహిరంగ సభకు మండలం నుండి భారీగా జన సమీకరణ హాజరయ్యేలా కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోడీ సభకు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారుల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ సందర్భంగా పరవాడ విచ్చేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును ఎమ్మెల్యే పంచకర్ల శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్యామ్ సుందర్,ఎమ్మార్వో అంబేద్కర్, మండల ఇన్చార్జ్ అధికారులు, పరవాడ మండలం స్థానిక ఉమ్మడి ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలలు పాల్గొన్నారు.

## మైనంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సయ్యద్ బాబా



జయభేరి, గజ్వేల్, జనవరి 07:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను హైదరాబాదులో బుధవారం భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా పేర్కొన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ హనుమంతరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. పైనంపల్లి హనుమంతరావు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులను అధిరోహించాలని సయ్యద్ బాబా ఆకాంక్షించారు.

## ఆయిల్ పామ్ తోటను పరిశీలించిన ములుగు ఏడిఏ అనిల్ కుమార్



జయభేరి, జగదేవ్పూర్, జనవరి 07:

ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక ఆదాయం లభిస్తుందని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం జగదేవ్పూర్ మండలం తీగుల్ గ్రామంలో ఆయిల్ పామ్ పంటలో అంతర పంటలుగా కూరగాయలు మరియు ఆకుకూరలు సాగు చేస్తున్న రైతు మల్లేశం తోటను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 20,500 దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత రావు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్, భాను, కిరణ్, కృష్ణమూర్తి, కవిత పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బట్టు అంజిరెడ్డి



జయభేరి, ములుగు, జనవరి 07 :

మండల కేంద్రం ములుగులో కాశమేనా జైపాల్ కొద్దిరోజులుగా అనారోగ్య కారణంతో మంగళవారం నాడు చనిపోయాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. మరియు వారితో పాటు మహదేవుని శ్రీనివాస్ గౌడ్, దాస చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

జయభేరి, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగింది. మెదక్లో 7.8 డిగ్రీలు, పటాన్చెరులో 11, రాజేంద్రనగర్లో 11, ఆదిలాబాద్లో 11.2, హకీంపేట్లో 14.3 డిగ్రీలు, నిజామాబాద్లో 15.2, దుండిగల్లో 15.3 డిగ్రీలు,హైదరాబాద్లో 15.9, హనుమకొండలో 16 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.




# క్రేజీ న్యూస్..

## శ్రీలీలకు బాలీవుడ్ నుంచి మరో ఆఫర్.!

'పుష్ప 2'లోని 'కిస్సిక్..' పాటతో బాలీవుడ్‌లోనూ అభిమానుల్ని సంపాదించుకున్నది అందాలభామ శ్రీలీల. అక్కడి నిర్మాతల కన్ను ఇప్పుడు ఈ తెలుగందంపై పడింది. ఇప్పటికే అక్కడ రెండు సినిమాలకు ఓకే చేసింది. త్వరలో మరో సినిమా చేయనున్నట్టు తెలుస్తున్నది. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్ ఆఫీస్‌లో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్‌తో శ్రీలీల మీడియాకు కనిపించిందట. దాంతో వీరిద్దరి కాంబినేషన్‌లో త్వరలోనే సినిమా రానున్నదని బీటౌన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కనున్నదని, దర్శకుడు, ఇతర వివరాలు తెలియాల్సివుందని వార్తలు వండేస్తున్నది బాలీవుడ్ మీడియా.



# మెగా డాటర్ రీ ఎంట్రీ..

టాలీవుడ్ మెగా డాటర్ నిహారిక కొణిదెల సినిమాలకు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తమిళ చిత్రం మద్రాస్ కారన్. RDX లాంటి బ్లాక్ బస్టర్ కొట్టిన మలయాళ నటుడు షాన్ నిగమ్ ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. కలైయరసన్, ఐశ్వర్య దత్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు వాలిమోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం పొంగల్ కానుకగా.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. మద్రాస్‌లో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది.



# బాలకృష్ణ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమా

'డాకు మహారాజ్' రాబోయే రోజుల్లో పలు సినిమాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని బలంగా నమ్ముతున్నా. బాలయ్యగారి అభిమానులకు ఒక మెమరబుల్ ఫిల్మ్ ఇవ్వాలనేది నిర్మాత నాగవంశీ కల. అందుకు తగ్గట్టే సినిమా తీశాం. ఇందులో అయిదు యాక్షన్ సీక్వెన్సులుంటాయి. ప్రతి సీక్వెన్స్ అభిమానులకు హై ఇస్తుంది. వినోదంతోపాటు, హత్తుకునే ఎమోషన్స్ కూడా ఇందులో ఉంటాయి.' అని దర్శకుడు బాబీ కొల్లి అన్నారు. ఆయన దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా రూపొందిన చిత్రం 'డాకు మహారాజ్'. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దర్శకుడు బాబీ మాట్లాడారు. ''డాకు మహారాజ్'ను రెండు తెలుగు రాష్ట్రాల్లో కావాల్సినన్ని థియేటర్లలో భారీగా విడుదల చేస్తున్నాం. యూఎస్‌లోనూ భారీస్థాయిలోనే విడుదల ఉంటుంది. అక్కడ బుకింగ్స్ కూడా బావున్నాయి. తెలుగుతోపాటు తమిళంలోనూ ఈ నెల 12నే సినిమా విడుదల కానుంది. సినిమా చూసి చెబుతున్నా.. 'డాకు మహారాజ్' అస్సలు నిరాశ పరచదు' అని నిర్మాత నాగవంశీ నమ్మకం వెలిబుచ్చారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com